



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

సోమవారం 18 ఆగస్టు 2025 - పేజీలు 8




# ఇచ్చేది మూరెడు..! మెనూ బారెడు.!!

**మెనూ చూస్తే బారెడు.. కేటాయింపులు చూస్తే జానెడు.. ఏం పెడతారు.. ఎలా పెడతారు.. కనీస ఆలోచన లేదు.. ఇక చిన్నారికి నెలకూ కూరగాయలు, పోపులకు కేవలం ఇచ్చేది రూ.45.. అదే గర్భిణీకి అయితే రూ. 112.50.. ఒక పక్క బయట మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి.. కేజీ కూరగాయలు కొనడమే గగనం.. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. వండి పెట్టలేమని చెబుతున్నారు..**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజన ప థకం మళ్లీ ప్రారంభమైంది. పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అం దించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికి కరోనా మహమ్మారి కారణంగా దాదాపు రెండేళ్లుగా లబ్ధిదారులకు డ్రై రేషన్ అందించారు. గతకొద్ది నెలలుగా చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం వండిపెడుతున్నారు. అయితే జూలై 1 నుంచి గర్భిణులు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే వండి వడ్డించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో పాటు మెనూ కూడా నిర్ణయించింది. అనే అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టే భోజనం తినేందుకు గర్భిణులు తల్లులు ముందుకు రావడం లేదని తెలిసింది, మెనూ ప్రకారం ఒక్కో కేంద్రంలో రోజుకు కనీసం 30 మందికైనా ఆయాలు మధ్యాహ్న భోజనం తయారు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు కోడిగుడ్లు ఉడికించడం కూడా ఆయాల బాధ్యతే. అయితే ఒక్క ఆయాతో ఈ పనులు నిత్యం ఏ విధంగా సాగుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేశారు. అయితే అంగన్ వాడీ కేంద్రాల్లో ఒక్క ఆయా మాత్రమే చిన్నారులను వారి ఇంటి నుంచి తీసుకొచ్చి తిరిగి ఇంటికి పంపడం, భోజనం అనంతరం

మిగతా 3వ పేజీలో

- టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ
- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
- టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు కూరపాటి మురళీ రాజు



### మండల, డివిజనల్ , మున్సిపల్ స్థాయిలలో

# ప్రజా ఫిర్యాదుల వేదిక అమలు

**జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి**

**గుంటూరు, మేజర్ న్యూస్** : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను నేడు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

### ప్రకాశం బ్యారేజ్ వద్ద పెరుగుతున్న

# నీటి మట్టం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కృష్ణానది వరద ప్రకాశం బ్యారేజి వద్ద ఆదివారం సాయంత్రం 5 గంటల నాటికి ఇన్, ఔట్ ఫ్లో 2.87 లక్షల క్యూసెక్కులు ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటిమట్టం గంట గంటకు పెరుగుతోందని భారీ.వర్షాల నేపథ్యంలో సోమవారం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉందని విపత్తుల నివారణ సంస్థ చెప్పింది. గోదావరి వరద ధవళేశ్వరం వద్ద 4.07లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ నదులు, పొంగిపొర్లే వాగులు,కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సోమవారం డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**– కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారంఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మురుగుకాల్వను పునరుద్ధరించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :**

తెనాలి మండలం గుడివాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా బృందం ఆదివారం పర్యటించింది. గ్రామానికి చెందిన రైతులతో కలసి వారు పంట పొలాలను, కొలకలూరు రైల్వే ట్రాక్ సందర్శించారు. తమ్మ శివరాం నాగ బోయిన సుబ్రహ్మణ్యం కడియాల శివరామ బ్రహ్మం తదితరులు మాట్లాడుతూ కొలకలూరు తెనాలి మధ్య దక్షిణ మధ్య రైల్వే వారు మూడవ రైల్వే లైన్ నిర్మాణం చేసే సందర్భంలో మురుగు కాలువ తూములు ఊడిపోయాయని పేర్కొన్నారు. దీనివలన 125 ఎకరాలు పైగా గల అగ్రహారం భూములు మురుగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు పర్యాయాలు ఎదబెట్టామని రైతులు తెలిపారు. రెవిన్యూ అధికారులు దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సంప్రదించి ఎరుకలపూడి వద్ద గల నక్కల గేటు వరకు ఉన్న కాలువను పునరుద్ధరించి తూములను ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ రైల్వే దోమల సమస్యను తెనాలి సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు సోమవారం తెనాలి రావలసిందిగా రైతుల్ని కోరారు. న నాగు బోయిన హనుమంతరావు, శివయ్య, గోపతోటి జకరయ్య, కప్పల వెంకటేశ్వరరావు, గోపతోటి జకరయ్య, గుంపెన రత్తయ్య, కప్పల వెంకటేశ్వరరావు, కర్రే గగరిన్ తదితరులు పాల్గొన్నారు.ద

# గిరిధారి మిత్రమండలి ఆధ్వర్యంలో వృద్ధులకు బియ్యం పంపిణీ



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూ:**

గిరిధారి మిత్రమండలి అధ్యక్షులు: బవిరి శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వయోవృద్ధులను వికలాంగులను ఆదుకోవాల్సిందిగా ఆకాంక్షించారు. కార్యక్రమానికి సకల వెంకట శివ ప్రియ జ్యోతి గుంటూరు కేదార్ కార్పొరేషన్, వీరితో పాటుగా పలకలూరు శివరావు దిండు రాజశేఖర్ గిరిధారి మిత్రమండలి సభ్యులు జుజ్జూరు శివకుమార్ ,పబ్బిశెట్టి సంజీవరావు, గార్లపాటి రోశయ్య గుప్తా, సింగంశెట్టి ఆంజనేయులు పలువురు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ నియామకం



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూ:** ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుగ్గిలి నాగేంద్ర నాయకత్వంలో ఆదివారం గుంటూరు జిల్లా కమిటీ నియామకం జరిగింది. గుంటూరు జిల్లా అధ్యక్షులుగా ఇందుర్తి వెంకట శివన్నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతనితో పాటు గుంటూరు పట్టణ అధ్యక్షులుగా యనగందల పూర్ణచంద్రరావు, గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులుగా మామిళ్ళపల్లి సుబ్బారావు, గుంటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా చిరుతన గళ్ళ భూలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పద్మ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ల బసవేశ్వర రావు రాష్ట్ర కమిటీ సారథ్యంలో గుంటూరు జిల్లా కమిటీ నియామకం చేయడం జరిగింది. గుంటూరు జిల్లా అధ్యక్షులుగా నియామకమైన ఐవీ శివన్నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సంఘీలందరినీ కలుపుకొని పోతూ శాలివాహన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని జిల్లా నలుమూలల నుండి ఏ సమస్యపై తమ వద్దకు వచ్చిన తమ శాయశక్తుల సమస్యను పరిష్కరించడంలో కృషి చేస్తానని తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన సంఘాలు శివన్నారాయణ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కమిటీ జిల్లా అధ్యక్షులుగా ఇందుర్తి వెంకట శివన్నారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఆకారపు అంకమ్మరావు, జిల్లా ఉపాధ్యక్షుడిగా కొండూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా సరిద్దిన శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పిడతాల నాగమల్లేశ్వరరావు, జిల్లా కోశాధికారిగా నిమ్మకూరు రమేష్,జిల్లా గౌరవ సలహాదారుగా దండు వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ సలహాదారులుగా బొంకూరి బ్రహ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శిగా మద్దికుంట శ్రీనివాసరావు లను ఎన్నుకోవడం జరిగినట్టు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరరావు వివరించారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**గుంటూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 69వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం గుంటూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా నగర కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. బ్రాడీపేటలోని శ్రీ షిరిడి సాయి దీనజన సేవా సమితి అంధుల పాఠశాలలో బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోరుతూ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీయు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మీరా, జిల్లా కార్యదర్శి కె. రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పి. భక్తవత్సలరావు, జిల్లా కమిటీ సభ్యుడు శ్యాం నాయక్, నగర అధ్యక్షుడు కొంగర వెంకయ్య, గౌరవ అధ్యక్షులు కె. తిరుపతి రెడ్డి, కార్యదర్శి కార్తీక్, ఉపాధ్యక్షులు భవిరి శెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల వీరభద్రరావు(భద్రం), సహాయ కార్యదర్శులు జి. అప్పారావు, కె. సుజిబాబు, రామ్ భాస్కర్, కోశాధికారి షేక్ సుభాని, కార్యవర్గ సభ్యులు చెరుకూరి సుబ్బారావు, వహీద్, రఘునాథ రెడ్డి, పి. కోటేశ్వరరావు, విశాలాంధ్ర జిల్లా ఇన్చార్జి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు మాట్లాడారు. ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. 1957 లో మానికొండ చలపతిరావు జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేసే ఏకైక యూనియన్ అని పేర్కొన్నారు. గత 69 ఏళ్ల నుంచి అనేక పోరాటాలు చేసి జర్నలిస్టు లకు అక్రిడిటేషన్లు, హెల్త్ ఇన్సూరెన్స్, ఆర్టీసీ బస్ పాస్ లు, ఇళ్ల స్థలాలు వంటి సౌకర్యాలు పొందడం జరిగిందని అన్నారు. పాత్రికేయులు మరింత సమిష్టిగా పని చేసి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్ర ప్రదేశ్, అధికారిక లోగో ఆవిష్కరణ

**– సంఘం గౌరవ అధ్యక్షులు గంగాధరరావు తెన్నేటి**





**గుంటూరు మేజర్ న్యూస్ :** అరండల్ పేటలోని ఓ హెూటల్ లో మరాఠా రాష్ట్ర సంఘం – ఆంధ్రప్రదేశ్ రిజిస్టర్డ్ కమిటీ వారు రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సంఘం లక్ష్యాలు, గత ఏడాది కాలంలో చేసిన పనులు, మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్రప్రదేశ్, అధికారిక చిహ్నం(లోగో) సంఘం గౌరవ అధ్యక్షులు గంగాధర రావు తెన్నేటి ఆవిష్కరణ చేశారు. మరాఠాల వివాహ సంబంధాల విషయంలో ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను సంఘం గమనించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా మరాఠా కళ్యాణం. కామ్ వేబ్సైటు సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు సింధే రవిచంద్ర రావు, ఉపాధ్యక్షులు కదం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అన్ని భాషలలో రూపొందించిన ఈ వెబ్సైట్ సేవలు దేశంలోని మరాఠాలు అందరూ ఉచితంగా పొందవచ్చునని మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరాఠా వెంకట్ సోమాజీ తెలియజేశారు. అంతేకాక ఇదే సమావేశం నందు 6 అక్టోబర్ 2025వ తేదీన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మరాఠాల ఛత్రపతి శివాజీ మహారాజ్ రాకకు ప్రధానమైన శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ దక్షిణ దిగ్విజయ్ దివస్ కార్యక్రమం కార్యాచరణ, నిర్వహణ బాధ్యతలు, కమిటీ సభ్యులకు నియామక పత్రాలు, ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకటేశ్వర రావు డుమ్నే, ఉపాధ్యక్షులు రామ్మోహన్ రావు మోతే, సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్లోజి జాదవ్, సెక్రెటరీ హరినాథ్ రావు జాదవ్, జాయింట్ సెక్రటరీ శంకరరావు మోరే, ఉప కోశాధికారి కదం రామచంద్రుడు, ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ గైకోటి వెంకటేశ్వర రావు , శ్రీకాంత్ డుమ్నే, లింగోజీ గటకాల పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

**– నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**

రైతన్న సంక్షేమార్థం అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసి అండగా నిలబడిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు మాచర్ల పట్టణం నుండి మార్కెట్ యార్డు వరకు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి నిర్వహించారు. అనంతరం సభ జరిగింది,. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తో కలసి పాల్గొన్నారు. పథకాల అమలు వీలు కాదని ప్రతిపక్షం అసత్య ప్రచారాలు చేసినా.. వాటిని తిప్పికొడుతూ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. అమ్మఒడి, మహిళలకు ఉచిత బస్సు.. ఇలా అన్ని పథకాలు మాట ప్రకారం అందిస్తోంది. మాచర్ల నియోజకవర్గంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నాం, వరికిపూడి సెల ప్రాజెక్టు, వాటర్ గ్రిడ్ పూర్తి చేసి తీరుతాం, మరోవైపు శరవేగంగా రహదారులు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు.



# యోగా జీవితంలో భాగమవ్వాలి

- పిల్లలకు యోగా నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.
- నియోజకవర్గంలో యోగా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం
- ఆరోగ్యకర దేశం యోగాతోనే సాధ్యం
- యోగా పోటీల విజేతలకు బహుమతుల అందజేసిన ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. స్థానిక అరండల్ పేటలోని కెనడీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధర్యంలో నిర్వహించిన యోగా చాంపియన్ షిప్ -2025 విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రస్తుతం ఉందని, కానీ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా జీవించాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలో యోగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందరికీ ఐశ్వర్యంకంటే ఆరోగ్యం ప్రధానమని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను అనుసరించాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రతి రోజూ విద్యార్థులను యోగా కేంద్రాలకు తీసుకెళ్లడాన్ని ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు. అప్పుడే పిల్లలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం కలిగిన పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. నియోజకవర్గంలో అనేక పేద వర్గాలు నివసించే ప్రాంతాలు ఉన్నాయని, వీరికి యోగాను చేరువ చేయాలని సూచించారు. యోగా గురువులు కొంత సమయాన్ని పేద వర్గాలు నివసించే ప్రాంతాల్లో యోగా కేంద్రాల నిర్వహణకు కేటాయించాలని కోరారు. తద్వారా ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని, మానసిక ఆనందాన్ని అందించిన వారవుతామని తెలిపారు. కార్యక్రమంలో కెనడీ స్కూల్ డైరెక్టర్ కే శ్రీకాంత్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అంకమ్మ రావు, యోగా టీచర్ వెంకట్, టీడీపీ నేత చిట్టాబత్తుని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సంక్షేమానికి నిబద్ధతతో కృషి చేస్తా



- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- రజక ముఖ్య నేతలతో ఆత్మీయ సమావేశం
- రజకుల సంక్షేమం తెదేపా తోనే సాధ్యం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రజకుల రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేసినది తెలుగుదేశం పార్టీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలు ప్రాంతాల రజక ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ రజకులు ఎప్పటి నుండో తమ పని తాము చేసుకుంటూ, వారికి వచ్చేపది రూపాయలతోనే జీవనం సాగించే వారు. ఇప్పటికీ రజకులు అనేక ఇబ్బందుల్లో ఉన్నారు. అయితే రజకుల రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేసిన పార్టీ తెలుగుదేశమే. టీడీపీ ప్రభుత్వ హయాంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం, అధ్యయన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రజకుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు కేటాయించి, అవసరమైన చోట్ల ధోబీ ఘాట్‌ల నిర్మాణం చేపట్టింది. ఉచిత విద్యుత్, ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించడం, ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించడం, చట్ట సభల్లో రాజకీయ ప్రాధాన్యం కల్పించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుందన్నారు. రజకులకు నిజమైన ఆత్మీయ బంధువు చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. రజకుల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా టీడీపీ మరింత బలంగా ముందుకు వెళ్తుందని, ఇందులో భాగంగానే తనను ఎమ్మెల్యే చేసిందని, తన పరిధిలో రజకులకు మెరుగైన రాజకీయ అవకాశాలు కల్పిస్తానని, రజకులకు జరుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం" అని గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రజక నాయకులు మాట్లాడుతూ రజకుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి ని తమ ప్రతినిధిగా చూస్తున్నాం. భవిష్యత్తులో రజకులకు మరింత రాజకీయ అవకాశాలు కల్పించే నాయకత్వం గళ్ళా మాధవిదే అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి గుంటూరు మరియు పరిసర ప్రాంతాల రజక నాయకులు, సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కొత్త లిక్కర్ పాలసీపై మద్యం వ్యాపారుల అసంతృప్తి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త లిక్కర్ పాలసీ అమల్లోకి తెచ్చింది. రూ 99కే క్వార్టర్ మద్యం అమ్మకాలు సాగిస్తోంది. లిక్కర్ రెవిన్యూ పెరిగింది. వైన్ షాపుల వద్ద పర్మిట్ రూమ్స్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. తాజాగా కేబినెట్ భేటీలో కొత్త బార్ పాలసీకి ఆమోదం తెలిపారు. ఈ పాలసీ మేరకు టెండర్ల దాఖలు కోసం ఎక్సైజ్ శాఖ కొత్త మార్గదర్శకాలను ఖరారు చేసింది. వీటిని మద్యం వ్యాపారులు వ్యతిరేకిస్తున్నారు. ఇలాగే కొనసాగితే తాము మద్యం వ్యాపారం చేయలేమని తేల్చి చెబుతున్నారు.

**మేము చేయలేం**

ఏపీ ప్రభుత్వం కొత్తగా బార్ పాలసీ ఖరారు చేసింది. కొత్తగా బార్ల ఏర్పాటు పైన విధి విధానాలను ప్రకటించింది. అయితే, అసలు ఇప్పుడు ఈ కొత్త బార్ పాలసీ సక్రమంగా అమలు సాధ్యమేనా అనే సందేహం మొదలైంది. ఎక్సైజ్ శాఖ తీసుకొచ్చిన ఈ మద్యం పాలసీ పైన మద్యం వ్యాపారుల్లో వ్యతిరేకత కనిపిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న నిబంధనలతో వ్యాపారం చేయలేమనే నిర్ణయానికి వస్తున్నారు. అసలు బార్ కోసం దరఖాస్తులే చేయకూడదని వ్యాపారులు ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చారు. గత నాలుగు రోజుల్లో మూడు జిల్లాలు మినహా అన్ని ఉమ్మడి జిల్లాల్లో వ్యాపారు లు సమావేశాలు నిర్వహించారు. ఎవ6రైనా కొత్తవారు వస్తే సరే గానీ, తమలో ఎవరూ దరఖాస్తు చేయకూడదని వారు నిర్ణయించారు.

**ఏమిటీ నిబంధనలు**

బార్ పాలసీలో భాగంగా తీసుకొచ్చిన నిబంధనల్లో ప్రధానంగా ప్రతి బార్‌కు 4 దరఖాస్తులు తప్పనిసరి అనే నిబంధన, ఇష్యూ ప్రైస్‌పై 15 శాతం అదనంగా అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్(ఏఆర్ఈటీ) వసూలు అంశాల పై వ్యాపారుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కొత్త బార్ పాలసీలో ఒక్కో బార్‌కు కనీసం 4 దరఖాస్తు లు తప్పనిసరిగా రావాలనే నిబంధన పెట్టింది. అంటే.. ఏదైనా బార్‌కు నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు వస్తే దానికి లాటరీ తీయకుండా ఆపేస్తా రు. దీంతో బార్ లైసెన్స్ కావాలనుకునే వారు కచ్చితంగా 4 దరఖాస్తులు సమర్పించాలి. ఒక్కో దరఖాస్తుకు రూ.5 లక్షలు రుసుము. అయితే లైసెన్స్ వచ్చినా, రాకపోయినా దరఖాస్తు రుసుము తిరిగి ఇవ్వరు. దీంతో లైసెన్స్ కావాలనుకునేవారు వేర్వేరు పేర్లతో రూ.20 లక్షలు వెచ్చించి దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది.

**ఇప్పుడేం చేద్దాం..**

అదే సమయంలో గత ప్రభుత్వం బార్లకు ఇచ్చే మద్యంపై అదనంగా విధించిన ఏఆర్ఈటీని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. సాధారణంగా మద్యం షాపులకు ఇష్యూ ప్రైస్‌పై మద్యం సరఫరా చేస్తారు. అంటే ఎమ్మార్పీలో లైసెన్సీకి ఇచ్చే మార్జిన్ మినహాయించుకుని మద్యం ఇస్తారు. ఉదాహరణకు ఒక సీసా ఎమ్మార్పీ రూ.100 అయితే, షాపులకు రూ.86కే సరఫరా చేస్తారు.రూ.14 షాపులకు దక్కుతుంది. కానీ గత వైసీపీ ప్రభుత్వం బార్లకు ఇచ్చే మద్యానికి ఇష్యూ ప్రైస్‌పై అదనంగా ఏఆర్ఈటీని విధించింది. వీటి పైన మద్యం వ్యాపారులు ప్రాంతాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇవే నిబంధనలు కొనసాగితే తాము వ్యాపారాలు చేయలేమని తేల్చి చెబుతున్నారు. దీంతో, ఇప్పుడు ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుందనేది కీలకంగా మారుతోంది.

## ఇచ్చేది మూరెడు..! మెనూ బారెడు.!!



(మొదటి పేజీ తరువాయి)

చిన్నారుల చేతులు శుభ్రపర్చడం వంటి పనులు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీంతో పాటు మధ్యాహ్న భోజనం తయారు చేసిన వంట పాత్రలను తిరిగి శుభ్రపర్చడం వంటి అదనపు పనులు ఆయా లకు భారంగా కానున్నాయి. దీంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేం చేయాలని చెబుతున్నారు.

**ముందు పెట్టుబడి పెట్టాల్సిందే...**

మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం, కందిపప్పు, నూనె,కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేస్తోం ది. అయితే కూరగాయలు,పోపులు, గ్యాస్‌ను అంగన్‌వాడీలు ముందుగా పెట్టుబడి పెట్టి కొనుగోలు చేయాల్సిందే. నెలంతా ఖర్చు చేసి మాసానంతరం బిల్లులు సమర్పిస్తే ప్రీ స్కూల్ పిల్లలు ఒక్కొక్కరికి రోజుకు కూరగాయలకు రూ.1.25 పైసలు, పోపులకు 25 పైసలు, గర్భిణులు, బాలింతలకు కూరగాయలకు రూ.3, పోపులకు 75 పైసలు వంతున ప్రభుత్వం చెల్లిస్తుంది. అంటే నెలకూ ఒక్కొక్క చిన్నారికి రూ.45, గర్భిణు లకు రూ.112.50 చెల్లిస్తారనమాట. కొత్తగా పథకం ప్రారం భించినా పాత మెనూనే అమలు చేస్తున్నారు.

**వారం మెనూ ఇలా..**

ఒక్కొక్క రోజు ఒక్కొక్క పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలతో భోజనం ఉండేలా మెనూ రూపొందించారు. సోమవారం తల్లులకు అన్నం, దోసకాయ పప్పు, కోడిగుడ్డు కూర, 200 మి.లీ. పాలు అందిస్తారు. పిల్లలకు అన్నం దోసకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు ఇస్తారు. మంగళవారం అన్నం, టమాటా పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు : పులిహెూర, టొమాటో పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ గురు వారం తల్లులకు ఎగ్‌ఫ్రైడ్ రైస్, ఆకుకూర కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం ఆకుకూర, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ శుక్రవారం అన్నం, బీరకాయ లేదా మునగాకు లేదా పాలకూరతో గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, సొరకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు, శనివారం తల్లులకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, ఉడికించిన కోడిగుడ్డు-1, 100 మి.లీ పాలను అందించనున్నారు.

**గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరిగా ప్రతిరోజు అందించాలి.**

రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా చాలామంది గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడానికి సుఖంగా లేరని అధికారులకు సమాచారం అందుతుంది. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్నారులకు మెనూ పదార్థాలు నేరుగా వారికే అందజేశారు.

## బీమా చెక్కును అందజేసిన ప్రభుత్వం చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** ప్రమాదంలో మరణించిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త కటికల విజయ్ కుమార్ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అందజేశారు. నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామానికి చెందిన కటికల విజయ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నేపథ్యంలో రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి వచ్చిన చెక్కు ను బాదిత కుటుంబానికి అందజేశారు. సందర్భంగా జీవి మాట్లాడుతూ కార్యకర్తలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు అండగా నిలుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి కేంద్రం వద్ద మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముందుగా యూనియన్ నాయకులు, సభ్యులు అన్నదాన శిబిరం వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పేదలు వృద్ధులు దివ్యాంగులు నిరాశ్రయులకు సభ్యుల చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 69 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై యూనియన్ అలుపెరగని పోరాటం చేస్తొందని చెప్పారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని శ్రీ శివ లింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి అధ్యక్షుడు కుర్ర శ్రీను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తెనాలి నియోజకవర్గ కార్యదర్శి యం గోపీచంద్, ఉపాధ్యక్షుడు తాడిగిరి శరత్ బాబు, ట్రెజరర్ దీపాల తారక సాయినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్దెల సాయినాథ్, జిల్లా కమిటీ సభ్యుడు బి మురళి, తెనాలి కమిటీ సభ్యులు ఆర్ వి కిరణ్ కుమార్, కంకిపాటి రమేష్ కుమార్, స్వామి, జి అనిల్, నరసింహ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సౌకర్యాలతో జెవియం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

## – సత్తెనపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

ఆధునిక సౌకర్యాలతో, అత్యాధునిక వైద్య పరికరాలతో, అనేక విభాగాల నిపుణుల సహకారంతో జెవిఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గుంటూరు ప్రజలకు అద్భుతమైన వైద్య సేవలను అందించనుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం కొత్తపేట మణిపురం ఫ్లైఓవర్ ప్రక్కన, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో నిర్మించబడిన జేవీఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించారు. ముందుగా పూజాక్రతును పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెనాలిలో గత మూడు దశాబ్దాలుగా పేద వారికి అందుబాటులో జేవీఎం తల్లి పిల్లల ఆసుపత్రిగా స్థానికులలో ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టిందన్నారు. డాక్టర్ కోటి నాగయ్య అక్కడ ప్రజలతో మమేకమై ఉండేవారని, ఇక్కడ కూడా ప్రజలతో మమేకమై పేరు ప్రతిష్టలు రావాలని కోరారు. పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రముఖులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఈస్ట్ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎమ్మెల్సీ,మాజీ మంత్రి అలపాటి రాజేంద్ర ప్రసాద్, పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు , నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు,గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, తులసి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, మాజీ ఎమ్మెల్యే, జనసేన నాయకుడు కిలారి వెంకట రోశయ్య, తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీ ష్ చంద్ర, మేనేజింగ్ డైరెక్టర్, ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్స్ కోటినాగయ్య పీడియాట్రిషన్ జె. వి. లక్ష్మి ఆబ్స్టెట్రిషన్ జె. పవన్ కుమార్ జనరల్ ఫిజీషియన్ జె. లోకేష్ జనరల్ సర్జన్ పెడియాట్రిక్స్ అండ్ పీడియాట్రిక్ సర్జరీ, నీయోనాటాలజీ, ఆబ్స్టెట్రిక్స్ & గైనకాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ, పల్మనాలజీ, ఈ ఎన్ టి అనస్థీషియాలజీ, న్యూరాలజీ, డెర్మటాలజీ, వాస్కులర్ సర్జరీ. నియోనాటల్ ఐసీయూ, 24x7 ఎమర్జెన్సీ సర్వీసులు, అడ్వాన్స్‌డ్ ఐసియు, మెజర్ & మైనర్ ఆపరేషన్ థియేటర్స్, లేబర్ రూమ్, ల్యాబొరేటరీ, అల్ట్రాసౌండ్, ఎక్స్–రే, గుంటూరు, పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రముఖులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులు ప్రజల హృదయాల్లో నిలుస్తారు : బగ్గి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులు ప్రజల హృదయాల్లో నిలుస్తారని సబ్ కోర్ట్ మాజీ ఏ.పి.పి, అన్నారు. ఆదివారం ఉదయం పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి మేదరమెట్ల హనుమంతరావు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పౌర సేవలు అందించిన సందర్భంగా సన్మానించారు. నిన్న నరసరావుపేట లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రంను మంత్రి నాదెండ్ల మనోహర్ గారి చేతులమీదుగా ఆయన అందుకొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ ఏ.పి.పి బగ్గి నరసింహారావు ఆధ్వర్యంలో పౌర సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజల మన్ననలు అందుకొన్న అధికారులు ప్రజా హృదయాల్లో చిర స్థాయి గా నిలుస్తారు అని అన్నారు. ఏ. ఎస్.పి పదోన్నత పొంది జిల్లా స్థాయిలో సేవలు అందించాలని కోరారు.

# కుల, మతాలకు అతీతంగా పోరాడితేనే స్వాతంత్ర్యం లభించింది

## – ప్రముఖ చరిత్రకారులు కళా రత్న అవార్డు గ్రహీత నసీర్ అహ్మద్




**గుంటూరు మేజర్ న్యూస్ :** దేశ స్వతంత్ర సంగ్రామంలో కులము మతము ప్రాంతంతో నిమిత్తం లేకుండా అందరూ కలిసి పోరాడారని ప్రముఖ చరిత్రకారులు కళా రత్న అవార్డు గ్రహీత నసీర్ అహ్మద్అన్నారు. స్థానిక బ్రాడీపేట గుంటూరు 2/6 యుటిఎఫ్ హాల్ నందు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమం "నాటి త్యాగాలు నేటి కర్తవ్యాలు" అనే అంశంపై సమైక్యతా సదస్సు జిల్లా అధ్యక్షులు మహబూబ్ సుభాని అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా ప్రముఖ చరిత్రకారులు కళా రత్న అవార్డు గ్రహీత నసీర్ అహ్మద్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో సమైక్య పోరాటాల గురించి మతసామరస్యం గురించి అనేక ఉదాహరణలను ఉదయించడం జరిగింది. మరొక వక్త యుటిఎఫ్ నాయకురాలు ఎండి షకిలా బేగం గారు మాట్లాడుతూ 78 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో నేటి పరిస్థితుల గురించి వివరించారు. దేశ స్వతంత్రం సాధన కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించినటువంటి పరిస్థితిని ఆ తర్వాత స్వేచ్ఛ స్వాతంత్రం సౌభ్రాతృత్వం లౌకికతత్వం ప్రాతిపదికగా పనిచేయడం జరిగింది. ఈరోజు అమెరికన్ సామ్రాజ్యవాద నీకి లొంగి భారతదేశం యొక్క సౌభ్రాతృత్వం లౌకిక తత్వం ప్రమాదం ఏర్పడిందని అన్నారు. మరొక వక్త మిడిల్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వివేకే సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అదేవిధంగా లౌకిక తత్వాన్ని కాపాడుకోవడం కోసం సమైక్యంగా ఉద్యమించడమే మన ముందున్న కర్తవమని అన్నారు ఈ కార్యక్రమానికి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి, సలీం, ప్రొఫెసర్ వేణుగోపాల్ విరసం నాయకులు రవిచంద్ర, నజీర్ మహెక్, సైదా , ఐద్వా నాయకురాలు కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ




**గుంటూరు మేజర్ న్యూస్ :** పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6,400 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలి అని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ అందించాలి. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్ల రూపాయలు బకాయిలను విడుదల చేయాలి హాస్టల్ విద్యార్థులకు నెలకు రూపాయలు మూడు వేలకు మెస్ బిల్లులు పెంచాలి ,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి.

హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి సొంత భవనాలను నిర్మించాలి ఎడిట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి ఎడిట్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తున్న జీవో 42, 35 లను రద్దు చేయాలి. యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి కాళీ వీసీ పోస్టులు భర్తీ చేయాలి. అర్హులైన వారికి తల్లికి వందనం రూపాయలు15,000 ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలి. వెనుకబడిన ప్రాంతాలకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి. అలాగే మండలానికి ఒక ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్, నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్ జిల్లా సహాయక కార్యదర్శులు పవన్ రూపస్ నగర అధ్యక్ష కార్యదర్శులు సౌమ్య యశ్వంత్ నగర ఉపాధ్యక్షులు హర్షిత గంగాధర్ సహాయ కార్యదర్శులు సంతోష్ సుభాని శశాంక్ సుర్జిత్ నగర గర్ల్స్ కన్వీనర్ సింధు శ్రీ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**వినుకొండ మేజర్ న్యూస్ :**

పట్టణంలోని హనుమాన్ నగర్లో ఉన్న సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచే శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం జరిగిన ఉట్టి కొట్టే కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకలో యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతే కాకుండా, ఆలయ ప్రాంగణంలో జరిగిన కోలాటాలు, భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కనపర్తి వెంకట్రావు నిర్వహించారు.
యండ్లూరి సతీష్, గాలం బ్రహ్మాజీ జడ వెంకటరావు బత్తుల రాజయ్య గాలం ప్రసన్న నర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఈ నెల 30 న సంచార, విముక్త జాతుల మహాసభలు

**– బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ**

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఈనెల 30వ తేదీన విజయవాడలో సంచార , విముక్త జాతుల మహాసభ నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. చంద్రమౌళి నగర్ లోని బిజెపి కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ హాజరై మాట్లాడుతూ సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంత్యోదయ లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ సంచార అర్ధ సంచార విముక్త జాతుల వారి కలల సాకారం కోసం పనిచేస్తుంది. ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి గారి ప్రభుత్వ సమయంలో సంచార జాతుల జనాభా లెక్కల మొదలు పెట్టారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీడ్ పథకం, డిఎన్టి కమిషన్ ఏర్పాటు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూలి ఈనెల 30వ తేదీ విజయవాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డి ఎన్ టి సంచార జాతుల కోసం స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ మాట్లాడుతూఎన్ టి, డి ఎన్ టి సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ స్ఫూర్తి కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ



కార్యక్రమంలో పాలపాటి రవికుమార్, చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మంత్రి సుగుణ, కార్యదర్శి నారాయణరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోతే శేషగిరి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు రమాదేవి, నాయకులు బండారుపల్లి రోశయ్య, పడమట రాదాకృష్ణ, రవికిరణ్, ఆదినారాయణ, సాయికృష్ణ, ముద్రబోయిన నాగరాజు, అంజిరెడ్డి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– యూనియన్ జండాను ఆవిష్కరించిన పురపాలక సంఘ చైర్మన్ మదార్ సాహెబ్**

**మాచర్ల మేజర్ న్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) యూనియన్ 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మాచర్ల పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రైల్వే స్టేషన్ రోడ్ లోని సిటీ కేబుల్ కార్యాలయం వద్ద నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి విలేకరుల ఐక్యత వర్ధిల్లాలి, జిందాబాద్ ఏపీయూడబ్ల్యూజే,జయప్రదం చేయండి 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని అంటూ నినాదాలు ఇస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న యూనియన్ జండా వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ షేక్ మదార్ సాహెబ్,బీసీ నాయకులు బృంగా రమణారావులు ముఖ్య అతిథులుగా పాల్గొని జండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు మాకు ఎంతో అభినాభావ సంబంధం ఉందని ఎల్లవేళలా జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ భవన ములో సీనియర్ జర్నలిస్టులకు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎలక్ట్రానిక్ మీడియా తరపున సీనియర్ జర్నలిస్ట్ టీవీ9ఖాసింను, ప్రింట్ మీడియా తరపున సీనియర్ జర్నలిస్ట్ ఎమ్మెస్ నాగేశ్వరరావును శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ సభలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి,ఐజెయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మాగులూరి రాంబాబులు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి యూనియన్ను బలోపేతం చేసుకోవాలని, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈనెల 5న జరిగిన జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేసిన నిరసన కార్యక్రమాల వలన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అక్రెడిటేషన్ మంజూరుకు జీవో జారీ చేసిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మాచర్లలో జర్నలిస్టుల అసోసియేషన్ భవన నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభిస్తామని అన్నారు. అనంతరం శ్రీశైలం రోడ్లో ఉన్న సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.



ఈకార్యక్రమంలో సామ్నా రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాస రెడ్డి,నియోజకవర్గ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామ మూర్తి,బాహాటం శేషగిరిరాజు, ఇల్లూరి పుల్లారెడ్డి, మణికంఠ, సీనియర్ జర్నలిస్టులు ప్రజాశక్తి రమేష్, బాలబోయిన పాపారావు, బూతుకూరి రామచంద్రారెడ్డి, దాసరి రాధా కృష్ణమూర్తి, ఓరుగంటి చెన్నకేశవరావు, యర్రగూటి రామచంద్రారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, పుణ్యమూర్తి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల కేశవ, నంద్యాల చెన్నారెడ్డి,గాజుల ముక్కంటి, పోలేపల్లి ఆనంద్, గట్ల కోటిరెడ్డి, తాటి విజయ్, ఏసుబాబు,తవిటి శ్రీకాంత్, బుట్టి అక్కయ్య,అక్బర్ జాని,ఎల్. సంతోష్,మాచర్ల డానియల్,బంక నాగేశ్వరరావు, యువతరం రవి, పరిమళ విజయ్,ప్రజారక్ష రవి,బొట్ల శ్రీనివాసరావు,శివ, చంద్రారెడ్డి సాగర్ బాబు,మేడవరపు బ్రహ్మచారి, చిన్ననాయక్,సిటీ కేబుల్ సురేష్, ఇమామ్, సాయి,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఐఎన్బి జానీ భాష, బచ్చు రాజ్ కుమార్,కొరట హరిబాబు, బాలబోయిన హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో జనసేవాదళ్ శిక్షణ క్యాంపు

**– సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**



దేశంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఉప్పెనలు పెను తుఫానులు వరదల వలన ప్రజల నివాసాలు మునిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడినప్పుడు రక్షణ కవచంలా ప్రజా సేవలో సైనికుల వలె నిస్వార్థ సేవలు అందించే జనసేవాదళ్ కార్యకర్తల శిక్షణ శిబిరం ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం సిపిఐ నిరంతర కార్యక్రమం అని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో జనసేవాదళ్ శిక్షణ శిబిరం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలు నగరంలో ఆగస్టు 23, 24, 25 తేదీలలో నిర్వహించుకుంటున్న సందర్భంగా 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మహాసభలకు విచ్చేయు పార్టీ శ్రేణులతో క్రమశిక్షణ కలిగినటువంటి ప్రజా ప్రదర్శన అగ్రభాగాన రెడ్ షర్ట్ వాలంటీర్స్ ఫాస్ట్ మార్చ్ నిర్వహణ ఇవన్నీ కూడా జనసేవాదళ్ శిక్షణ పూర్తి చేసుకున్న కార్యకర్తలు నిర్వహిస్తారని ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేని ప్రదర్శన జరగాలంటే జనసేవాదళ్ కార్యకర్తల కవాతు ముఖ్యమని వారిని అనుసరించి క్రమశిక్షణ కలిగిన ప్రదర్శన జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ అనేక సందర్భాలలో అగ్ని ప్రమాదాలు వరదలు తుఫానులు ఉప్పెనలు సంభవించినప్పుడు ప్రజల సేవలో సైనికుల వలె నిస్వార్థ సేవలు అందించే జనసేవాదళ్ కార్యకర్తల శిక్షణ పొందిన కార్యకర్తలు నిరంతరం ప్రజా సేవ తత్పరుల వలె పార్టీ ప్రజా శ్రేణులతో నిర్వహించే ర్యాలీలలోను క్రమశిక్షణ కలిగిన సైనికుల వలె అకుంఠిత దీక్షతో ఆయా కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 23వ తేదీన ఒంగోలు నగరంలో జరిగే రాష్ట్ర 28వ మహాసభల్లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ, జాతీయ రైతు సంఘం నాయకులు రావుల వెంకయ్య సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరావు,జెవియస్ మూర్తి రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు తదితరు పాల్గొని ప్రసంగిస్తారు కావున పల్నాడు జిల్లా లోని ఏడు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు ఎక్కువ సంఖ్యలో ఒంగోలులో జరుగు మహా ప్రదర్శనలోనూ బహిరంగ సభలోను పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కాసా రాంబాబు నియోజకవర్గ కార్యదర్శి ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బారావు సి హెచ్ సత్యనారాయణ రాజు, సిపిఐ వినుకొండ ఏరియా నాయకులు రాయబారం వందనం, పట్టణ కార్యదర్శి షేక్ చిన జాను సైదా, ఎఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య రోడ్డ అంజిరెడ్డి జనసేవాదళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేటలోని రామకృష్ణ ఓరియంటల్ గవర్నమెంట్ హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 పథకం లో భాగంగా, స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం మరియు ఆటస్థలం మెరుగుదల కోసం పూర్వ విద్యార్థులు సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో సహకరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఈ చొరవ సంతోషకరమని తెలిపారు. ఇదే మాదిరిగా నియోజకవర్గంలో సౌకర్యాల లేమితో ఉన్న ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధి చేయడానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసే అవకాశం త్వరలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్కూలు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈమని పిఏసిఎస్ అధ్యక్షులుగా కొమ్ము బుల్లయ్య



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్ష సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. సొసైటీ వద్ద జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా కొమ్ము బుల్లయ్య, సభ్యులుగా గోపిశెట్టి శ్రీనివాసరావు , తాడి బోయిన శ్రీనివాసరావు లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కే. సంనేని శ్రీ అనిత, పసుపులేటి శ్రీనివాసరావు ,ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, ఉన్నం ఝాన్సీ రాణి, గ్రామ సర్పంచ్ సిద్దెల శ్రీవాణి ఉజ్వల హరిణి ,ఎంపిటిసి గేరా నిర్మల ,పార్టీ నాయకులు అంచె మారుతి వరప్రసాద్, కాబోతు దేవదాస్ ,ఎండి నిజాముద్దీన్ ,సిహెచ్ రోశయ్య, కొండూరు ముత్తయ్య ,ఎడ్ల సాయి కృష్ణ,సొసైటీ కార్యదర్శి తిరుమలరావు, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ జన్మదిన వేడుకల్లో భాగంగా - దుర్గిలో ఘన రక్తదాన శిబిరం



**దుర్గి మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు,పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత, ఆకుల జగదీష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ నుండి ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులిహోరి, సమన్వయకర్త భూసా రామాంజనేయులు, అధికార ప్రతినిధి నక్షత్ర ప్రసాదరావు, మండల అధ్యక్షులు తోటకూర శ్రీను, బీమా అమరయ్య, రుద్రాల రవి, కాకర్ల హనుమంతు, కామేపల్లి కృష్ణబాబు మరియు చిరంజీవి అభిమానులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పాపం పల్నాడుకు నామినేటెడ్ పదవులు రావా..!

- జిల్లాకు నామినేటెడ్ పదవుల్లో అన్యాయం
- గరంగరంగ కూటమి నేతలు
- కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి
- జెండాలు మోస్తే పదవులేవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:**

పల్నాడు జిల్లాలో కష్టనష్టాలు భరించి పార్టీ జెండాలు మోసం.... నామినేటెడ్ పదవుల్లో కూడా న్యాయం దక్కలేదు.. పార్టీ నేతలకు.. నాయకులకు చెప్పి చెప్పి విసిగి వేసారి పోయాం... ఒక్క కీలకమైన పదవి అయినా పల్నాడు కి ఇచ్చారా.. వైకాపా హయాంలో ఇద్దరికీ మంత్రి పదవులు ఇచ్చారు... కూటమి అధికారంలోకి వచ్చింది..కనీసం ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదు.. పదవుల్లో పల్నాడు జిల్లాకు తీరని అన్యాయం జరుగుతోంది.. ఎవరికి చెప్పుకుంటే తమ బాధలు తీరుతాయి... వైకాపా ఐదేళ్ల పాలనలో ఆర్థికంగా... రాజకీయంగా నష్టపోయాం... దెబ్బతిన్న దేశం నాయకులు ఇప్పటికీ ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి... పల్నాడు జిల్లాపై కూటమి నేతల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఇంకా కొన్ని నామినేటెడ్ పదవులను ఇవ్వలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు కూడా అన్యాయం జరుగుతోందని జనసేన, భాజపా నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. కష్టపడి పార్టీ గెలుపుకి పనిచేశాం. మాకు ప్రాధాన్యత లేదా? అంటూ కూటమిలో భాగస్వాములైన జనసేన, భాజపా నేతలు నిట్టూరుస్తున్నారు.. ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో రాయలసీమ, కోస్తా, గుంటూరు, ప్రాంతాల కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని కీలకమైన నామినేటెడ్ పోస్టులను ప్రకటించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నా, పనిచేసే వారికే పదవులు, జెండా మోసిన వారిని గుర్తిస్తా అంటూ కాలయాపన చేస్తూ ఇంకో ఏడాది గడిపిన ఆశ్చర్యపోనవసరం లేదని కూటమి నేతలు అధినేత తీరును తప్పుపడుతున్నారు.. ఈసారి జాబితాలోనైనా పల్నాడుకు అవకాశం ఉంటుందో లేదో చూద్దాం....

ఏపీ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీ లు కూటమిగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అనేక కార్పొరేషన్లు, సంస్థలు, బోర్డులలో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తూ వస్తోంది. అయితే ఈ ప్రక్రియలో పల్నాడు జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవుల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ, వారి ఆకాంక్షలు నీరుగారిపోతున్నాయి.

**నామినేటెడ్ పదవుల్లో పల్నాడుకు అన్యాయం :**

కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో పల్నాడుకు దక్కలేదనే చెప్పాలి. ఇప్పటివరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో టీడీపీకి 15, జనసేనకు 3, బీజేపీకి 1, అమరావతి జేఏసీకి 2, ఒక స్వతంత్ర అభ్యర్థికి 1 పదవి కేటాయించారు. అయితే ఈ పదవుల్లో పల్నాడు జిల్లాకు ఒక్క చైర్మన్ పదవి కూడా దక్కలేదు. చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన కుర్రా అప్పారావుకు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి మాత్రమే లభించింది, ఇది కూడా ఒక సాంకేతిక పదవిగానే పరిగణించబడుతోంది.

**ప్రాంతీయ అసమానతలు :**

ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ భాగం తిరుపతి ఏలూరు తాడేపల్లిగూడెం గుంటూరు , నెల్లూరు వంటి జిల్లాలకు కొన్ని నామినేటెడ్ పదవులు కేటాయించబడ్డాయి. పల్నాడు జిల్లాకు ప్రాధాన్యత ఉన్న పదవి దక్కలేదనే చెప్పాలి , ఇది జిల్లా రాజకీయ ప్రాముఖ్యతకు సరిపోదని విమర్శకులు అంటున్నారు. టీడీపీ నామినేటెడ్ పదవుల్లో 68% (15/22) ఆక్రమించగా, జనసేనకు 14% (3/22), బీజేపీకి 5% (1/22) మాత్రమే దక్కాయి. పల్నాడులో జనసేన, బీజేపీ కార్యకర్తలు ఎన్నికల్లో కీలక పాత్ర పోషించినప్పటికీ, వారికి ఒక్క పదవి కూడా రాకపోవడం అసంతృప్తికి కారణమైంది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కనీసం 10 జిల్లాలకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కినట్లు చెబుతున్నారు..

**రాజకీయ పరిణామాలు :**

పల్నాడు జిల్లాలో నామినేటెడ్ పదవుల కేటాయింపులో ఈ అసమానతలు కూటమి భాగస్వాముల మధ్య అంతర్గత విభేదాలకు దారితీసే అవకాశం ఉంది. జనసేన, బీజేపీ కార్యకర్తలు టీడీపీ ఆధిపత్య ధోరణిని ప్రశ్నిస్తున్నారు. "మేము కూటమిలో భాగస్వాములం కాదా? మా కార్యకర్తలకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదు?" అని ఒక బీజేపీ నాయకుడు ప్రశ్నించాడు. ఈ అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఐక్యతపై ప్రభావం చూపవచ్చు. పల్నాడు జిల్లా రాజకీయంగా సున్నితమైన ప్రాంతం కావడంతో ఈ నిరాశ కార్యకర్తల ఉత్సాహాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. పల్నాడు జిల్లాకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో జరుగుతున్న అన్యాయం కూటమి ప్రభుత్వంలోని అంతర్గత సమన్వయ లోపాన్ని సూచిస్తోంది. జిల్లా కార్యకర్తల ఆకాంక్షలను నిర్లక్ష్యం చేయడం వల్ల కూటమి ఐక్యతకు గండి పడే ప్రమాదం ఉంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే, రాజకీయంగా కీలకమైన పల్నాడు జిల్లాలో కూటమి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరిగే అవకాశం ఉంది. కూటమి నాయకత్వం ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మహిళల్ని మహారాణుల్ని చేయటమే కూటమి లక్ష్యం


**– పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం గర్వకారణం**



**గుంటూరు మేజర్ న్యూస్:** స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో కూటమి ప్రభుత్వం సంక్షేమ రంగంలో మరో ముందడుగు వేసిందని , మహిళల్ని మహారాణుల్ని చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జనసేన పార్టీ కృష్ణ, పెన్నా కో ఆర్డినేటర్ పార్వతి నాయుడు అన్నారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు హిమని సెంటర్లో కూటమి నాయకుల మరియు ఝాన్సీ లక్ష్మీ భాయ్ చిత్రపటాలకు కూటమి నేతలు , వీరమహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్వతి నాయుడు మాట్లాడుతూ... ఏ సంక్షేమ పథకానికి రానంత స్పందన ఉచిత బస్సు పథకానికి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఈ స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఆత్మ గౌరవంతో పాటూ పెద్ద ఆర్థిక వెసులుబాటు కల్పించిం దన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని పార్వతి నాయుడు అన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు విజయవంతం గా అమలు చేస్తుంటే వైసీపీ నేతలు ఆశ్చర్యపోతున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తమ నాయకుడు జగన్ రెడ్డి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవస్థల్ని కుప్పకూ ల్చినా, రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించినా , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఏక కాలంలో ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో అర్థం కాక వైసీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారని ఏద్దేవా చేశారు. స్త్రీ శక్తి పథకంతో వైసీపీ నేతలకు మతి భ్రమించిందన్నారు. ఈ పథకం చిరు ఉద్యోగినులకు , విద్యార్థినులు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, భగవంతుని ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉంటాయని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో కోలా పద్మావతి, లంకా మాధవి , ధరణి, సరోజినీ, నాజర్ వలి, బందెల నవీన్, బద్రి , రెల్లి నాగరాజు, ఆలపాటి రాకి, వద్దే సుబ్బారావు, కోలా అంజి, నందూరి స్వామి, శెట్టి శ్రీను, రామకృష్ణ, హఫీజ్, తేజ , స్టూడియో బాలాజీ , జక్కా రాఘవులు , షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

# వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తే నా లక్ష్యం

**రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్ రెడ్డి..!**
**ట్రాక్టర్ ర్యాలీలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**






**మాచర్ల మేజర్ న్యూస్ :** దశాబ్దాల కల వరికపూడిశెల పూర్తి చేయకుంటే నా పదేళ్ల రాజకీయ జీవితం వ్యర్థమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మాచర్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన విజయోత్సవ టాక్టర్ ర్యాలీలో ఎంపీ లావు, స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ ర్యాలీలో మాచర్ల నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 500 టాక్టర్స్‌తో రైతులు పోటెత్తారు. పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయ స్వామి వారి దేవస్థానం నుంచి మార్కెట్ యార్డ్ వరకు సాగిన ట్రాక్టర్స్ ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న రైతులకు స్వయంగా ట్రాక్టర్స్ ను నడిపి ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి అభివాదం చేశారు. స్థానిక రింగురోడ్, పార్క్ సెంటర్, బస్టాండ్, చంద్రవంక బ్రిడ్జి, నెహ్రూ నగర్ మీదుగా మాచర్ల మార్కెట్ యార్డ్ వం-కు సాగిన ర్యాలీలో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ.., రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ లావు ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడారు.

వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తే నా లక్ష్యం.పదేళ్ల రాజకీయ జీవితంలో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల వరికిపూడిసెల ప్రాజెక్ట్ ను పూర్తి చేయడమే లక్ష్యమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లాలంటే.. సాగు, తాగునీరు కీలక పాత్ర పోషిస్తుంటాయని.., అవి పుష్కలంగా ఉండాలంటే అందుకు తగిన విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించామన్నారు. వరికిపూడిసెల, జల్ జీవన్ మిషన్ ద్వారా వాటర్ గ్రీడ్ ను పూర్తి చేస్తే.., ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలానే రైతు ఉత్పత్తులను జిల్లా మార్కెట్ యార్డుకు తరలించేందుకు అణువుగా నియోజకవర్గంలో అనేక రహదారులను కలుపుతూ.., రాష్ట్ర, జాతీయ రహదారుల నిర్మాణాలకు రూ. 2, 500కోట్లు ఖర్చు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని, ప్రాజెక్టులు మొత్తం వరద నీటితో నిండి జలకల సంతరించుకున్నాయని వివరించారు. సూపర్ సిక్స్ హామీలని అమలవుతున్నాయని, రైతుల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు.రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్ రెడ్డి. రైతు సంక్షేమానికి తిలోదకాలు వదిలి.., రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజుగా జగన్ రెడ్డి రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూత అందిందని వివరించారు. బూటకపు ఓదార్పులు, దగాకోరు ధర్నాలతో జగన్ రెడ్డి అనేక కుట్రలకు పాల్పడుతున్నారని.., వాటిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని విమర్శించారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో పెద్ద ఎత్తున టాక్టర్స్ తో తరలివచ్చిన ప్రతి ఒక్కరైతుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి రైతులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలను చంపి.. తండ్రి ఆత్మహత్య





**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

గుంటూరులోని సాయిబాబా నగర్‌లో దారుణం జరిగింది. నరసరావుపేటలో ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న యూసఫ్ (28) తన భార్య సైదా బీతో గొడవపడ్డాడు. తన ఇద్దరు మగపిల్లలను తీసుకుని ఈనెల 14న గుంటూర్శు సాయిబాబా నగర్‌లో ఉంటున్న తన అక్క మల్లాబు ఇంటికి వచ్చాడు. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పిల్లలకు ఎలుకల మందు పాలలో కలిపి ఇచ్చి, అనంతరం తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. భార్య సైదాబీ గొడవపడిన ఆటో డ్రైవర్ ఉదయం పిల్లలను తీసుకొని నేరుగా పొన్నూరు రోడ్ లోని తన అక్క ఇంటికి వచ్చాడు. అక్కబావ తో పాటు వారి పిల్లలు బయటకు వెళ్లారు. ఇదే అదనగా భావించిన ఆటో డ్రైవర్ విచక్షణ మరిచిపోయాడు. కన్న పేగు బంధాన్ని తుంచి వేసుకున్నాడు. బలవంతంగా ఇద్దరు చిన్నారులకు ఎలుకల మందు పాలలో కలిపి బలవంతంగా తాగించాడు. అనంతరం తాను ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సాయంత్రం ఇంటికి వచ్చిన అక్క కుటుంబ సభ్యులు విషయాన్ని గుర్తించి కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలిసిన వెంటనే లాలాపేట పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు, మృతుల వివరాల గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. ఆదివారం లాలాపేట పోలీసులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈస్ట్ డి.ఎస్.పి అజీజ్ ఆధ్వర్యంలో సీఐ శివప్రసాద్ కేసు దర్యాప్తు చేపట్టారు. ఎలుకల మందు కలిపిన పాలు పాత్రలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పిల్లలు పాలు తాగటానికి నిరాకరించారా?... ఈ పద్యంలో అతను చిన్నారులను దిండుతో ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడా... అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పెదనందిపాడు (కుమ్మర) శాలివాహన మండల అధ్యక్షుడిగా నిజాంపట్నం సుబ్బారావు

**పెదనందిపాడు: మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుర్తి వెంకట శివ నారాయణ గారు ఆదేశాలతో పెదనందిపాడు మండల అధ్యక్షుడిగా నిజాంపట్నం వెంకట సుబ్బారావు నియమించడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా కానుగుల నాగభూషణం నియమించడం జరిగింది. త్వరలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోని శాలివాహన కలిసి మండల కమిటీ పూర్తిగా నియమించడం జరుగుతుందని మండల అధ్యక్షుడు గా ఎన్నికైన నిజాంపట్నం వెంకట సుబ్బారావు తెలియజేశారు. నియామకానికి సహకరించిన గుంటూరు జిల్లా యువజన అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుబ్బారావుకి జిల్లా అధ్యక్షుడు వెంకట శివ నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్టుగా నిజాంపట్నం వెంకట సుబ్బారావు తెలియజేశారు.

## వైన్స్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్





**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలోని మద్యం వైన్స్ షాపులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్ జి సూర్యనారాయణ ఆకిస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాకులను పరిశీలించారు. ఎంఆర్పి ధరలకు వినియోగదారులకు విక్రయిస్తున్నారా లేదా అని షాపు నిర్వాహకులను ప్రశ్నించారు .అదేవిధంగా స్వయంగా విక్రేతలను అడిగి అధికారేట్లకు అమ్ముతున్నారా ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు అమ్ముతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. హౌసింగ్ బోర్డు వద్ద గల విజయ దుర్గ వైన్స్, చుట్టుగుంట వద్ద గల మిత్ర వైన్స్ లను ఆయన ఈ ఆకస్మిక తనిఖీ చేశారు.

## అల్పపీడనం వాయుగుండం మారే అవకాశం

**– విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటన**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

పశ్చిమమధ్య,వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల ఉత్తరాంధ్ర,దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని అల్పపీడనం కేంద్రీకృతమైందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ 24 గంటల్లో వాయుగుండం గా మారే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఎల్లుండి మధ్యాహ్నానికి దక్షిణఒడిశా–ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని చెప్పారు. దీని ప్రభావంతో రెండు రోజులు కోస్తాలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. దీని ప్రభావం వల్ల తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి చెప్పారు. ఈ సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట పట్టణంలోని రాధాసుందర్ కళ్యాణ మండపం నందు నలగంగుల వారి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని తన వధూవరులను ఆశీర్వదించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రముఖ డాక్టర్ లు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పుతోళ్ళ శ్రీనుకు 4.5 లక్షల సీఎం సహాయనిది చెక్కు అందజేత



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ళ శ్రీనుకు ఆర్థిక ఇబ్బందులు నెలకొన్న నేపథ్యంలో సీఎం సహాయనిధి ద్వారా రూ. 450000 చెక్కును ఆదివారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయులకు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి ఉప్పుతోళ్ళ శ్రీను కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానికంగా ఉంటూ ఉప్పుతోళ్ల శ్రీను కుటుంబానికి అండగా నిలిచిన తోట వీరాంజనేయులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేరళలో ప్రాణాంతక వ్యాధి పై పుకార్ల షికారులు

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** కేరళలో బయటపడ్డ మరో ప్రాణాంతక వ్యాధి.. మూడు రోజుల్లోనే బాలిక మృతి! పై ఏపీలో పుకార్ల షికారులు కొడుతున్నాయి. కోజికోడ్ జిల్లాలోని తొమ్మిదేళ్ల బాలికకు అమీబిక్ ఎన్‌కెఫలిటిస్ సోకిందని,ఈ ఏడాది జిల్లాలో మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయన్న వైద్యులు అక్కడ వైద్యులు తెలుపుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతుంది. దీనిపై పలు అంశాలను వివరిస్తూ కలుషిత నీటిలో ఉండే అరుదైన "బ్రెయిన్ ఈటింగ్ అమీబా" వల్ల ఈ వ్యాధి వస్తుందన్న వైద్య నిపుణులు , కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ జిల్లాలో తొమ్మిదేళ్ల బాలిక మృతికి అరుదైన మెదడు వాపు వ్యాధి ,అమీబిక్ ఎన్‌కెఫలిటిస్ కారణమని రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు నిన్న ధృవీకరించారు తెలియ వచ్చింది.. కలుషిత నీటిలో ఉండే అరుదైన "బ్రెయిన్ ఈటింగ్ అమీబా" వల్ల ఈ వ్యాధి వస్తుందని వైద్య నిపుణులు వెల్లడించారు. కోళికోడ్ జిల్లాలోని తమరస్సేరీకి చెందిన బాలిక జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలతో బాధపడుతుండటంతో ఈ నెల 13న కుటుంబ సభ్యులు సమీప ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మరుసటి రోజు కోజికోడ్ వైద్య కళాశాలలకు తరలించగా, అదే రోజు చికిత్స పొందుతూ బాలిక మృతి చెందింది. ఈ వ్యాధికి సంబంధించి ఈ ఏడాది జిల్లాలో మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయని వైద్యులు వెల్లడించారు. మరోవైపు ఈ వ్యాధి సోకడానికి కారణమైన అమీబా గురించి అన్వేషించడానికి వైద్య నిపుణుల సూచన మేరకు బాలిక నివాస పరిసరాల్లోని నీటి కాలువలు, చెరువులు వంటి వాటిని అధికారులు పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనా ఇటువంటి వాటిపై ముందస్తు చర్యలు చేపట్టి అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎంతవరకు నిజమనేది నిజ నిర్ధారణ తేడాల్సింది.



## శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ నియామకం

**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుగ్గిలి నాగేంద్ర నాయకత్వంలో గుంటూరు జిల్లా కమిటీ నియామకం గుంటూరు జిల్లా అధ్యక్షులుగా ఇందుర్తి వెంకట శివన్నారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గుంటూరు పట్టణ అధ్యక్షులుగా యనగందల పూర్ణచంద్రరావు గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులుగా మామిళ్ళపల్లి సుబ్బారావు గుంటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా చిరుతన గళ్ళ భూలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పద్మ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ల బసవేశ్వర రావు రాష్ట్ర కమిటీ తరపున హాజరై గుంటూరు జిల్లా కమిటీ నియామకం చేశారు. గుంటూరు జిల్లా అధ్యక్షులుగా నియామకమైన ఐవీ శివన్నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సంఘీలందరినీ కలుపుకొని పోతూ శాలివాహన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని జిల్లా నలుమూలల నుండి ఏ సమస్యపై తమ వచ్చిన తమ శాయశక్తుల సమస్యను పరిష్కరించడంలో కృషి చేస్తానని తెలియజేశారు.



## కర్నాటి మురళిని అభినందించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**



జాతీయ చేనేత అవార్డు గ్రహీత కర్నాటి మురళిని సత్కరించిన పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సత్తనపల్లి లోని అతని నివాసంలో ఆదివారం అభినందించారు. చేనేత రంగం అభివృద్ధి, చేనేత కార్మికులకు ఉపాధి, నూతన పథకాల అమలుపై సూచనలు అందించిన ఎంపీ కృష్ణదేవరాయలకు కర్నాటి మురళీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ కట్టా శివ దుర్గారావు ,మాజీ కౌన్సిలర్ ఆకుల స్వరూప హనుమంతరావు, వార్డు ప్రెసిడెంట్ ముసిని బాబు సొసైటీ బాధ్యులు వంగర శ్రీనివాసరావు, చొప్పా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆళ్లవారి కొలుపులు

**గుంటూరు మేజర్ న్యూస్ :**



గుంటూరు నగర శివారు ఏటుకూరు గ్రామంలో ఆళ్లవారి కొలుపుల మహోత్సవం ఘనంగా జరుగుతోంది. ఆదివారం ఆళ్లవారి తినంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, మొక్కలు చెల్లించారు. రాత్రి అమ్మవారికి ముగ్గుల కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. తెల్లవారుజా మున రెండు గంటలకు కప్పెరతో భారీ ఊరేగింపు జరిపారు. సోమవారం మహా పొంగలి బాండవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ పర్యవేక్షకులు ఆళ్ల రవి దేవరాజ్ తెలిపారు. కార్యక్రమంలో ఆళ్ళ వంశీకులు, ఆడపడుచులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి సాయంత్రం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి : మంత్రి అనిత


**గుంటూరు, మేజర్ న్యూస్ :**

పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంపై ఏపీ విపత్తు నిర్వహణ, హోంశాఖ మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరిస్థితి తీవ్రతను బట్టి ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీఆర్ఎఫ్‌తో సమన్వయం చేసుకుంటూ తగినన్ని బృందాలను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని దిశానిర్దేశం చేశారు. కొండ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేస్తూ.. ముందస్తు హెచ్చరికల ఆధారంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని స్పష్టం చేశారు.

# మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం

- గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి
- గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిథ్యం కల్పించాలి
- జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

**వినుకొండ మేజర్ న్యూస్ :** గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేరిస్తే ఊరుకునేదే లేదు. వినుకొండ రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు తీర్మానం మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం జరుగుతోందని, గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిథ్యం కల్పించాలని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. వినుకొండ జాషువా కళామందిర్ లో ఆదివారం నిర్వహించిన గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని జాషువా కళామందిర్ ఆడిటోరియంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అధ్యక్షతన వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. ఎస్టీలో ప్రధానంగా సుగాలి, చెంచు, ఎరుకల, యానాది ఇలా అనేక జాతులు ఉన్నారన్నారు వీరందరికీ సరైన సమాన ప్రాతినిధ్యం లేదన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు. కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకి మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, బీఎస్పీ పార్టీ కార్యదర్శి రాజు, పల్నాడు జిల్లా యువజన నాయకుడు జరపల కృష్ణా నాయక్, యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు రంగ నాయక్ గౌరవ అధ్యక్షుడు విష్ణు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బాలాజీ నాయక్, డాక్టర్ కోటేశ్వరరావు నాయక్ ఒంగోలు జిల్లా అధ్యక్షుడు సైదా నాయక్, మాచర్ల జడ్పీటిసి మల్లు సామి, రేమిడిచర్ల సర్పంచ్ బ్రహ్మం, రాంజీ నాయక్, వివిధ సంఘాల నేతలు హాజరయ్యారు.



# బ్యాంకులపై ఫిర్యాదు చేయొచ్చు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే బ్యాంకులపై ఫిర్యాదు చేయవచ్చునని నిపుణులు సలహాలు ఇస్తున్నారు. బ్యాంకు లపై ఎక్కడ పిర్యాదు చెయ్యాలి? అనేదాన్ని మొదలుకొని ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందా అనే విషయాల వరకు కులంక్షంగా చర్చించిన నిపుణులు సలహాలు సూచనలు అందజేస్తున్నారు వాటిపై పలు వివరాలను గమనించగలరు. ఆర్బీఐ బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకం అంటే ఏమిటి బ్యాంకులు సరిగా స్పందించకపోతే ఏమి చెయ్యాలి కొన్ని సార్లు బ్యాంకు మనలను విసిగిస్తుంది. ఏదైనా అనుకోని సమస్య వచ్చినప్పుడు సరైన స్పందన ఉండదు. కస్టమర్ కేర్ కు ఫోన్ చేసినా బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ కు వెళ్లినా సంతృప్తికర పరిష్కారం రాదు. అలాంటి సందర్భాల్లో ఏమీ చేయలేక మిన్నకుండిపోతారు. అయితే అలాంటి పరిస్థితుల్లో ఏకంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్బీఐ)కు మీ బ్యాంకుపై ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. అందుకోసం ఆర్బీఐ ప్రత్యేకమైన విధానాన్ని అమలు చేస్తోంది. దాని పేరు ఆర్బీఐ బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకం. దీని ద్వారా వినియోగదారులు తమ బ్యాంకులో పరిష్కారం కాని సమస్యలపై ఫిర్యాదు చేయడానికి ఉపకరిస్తుంది. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ అంటే? బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ అంటే ఓ సీనియర్ అధికారి. ఈయనను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమిస్తుంది. బ్యాంకింగ్ సేవలలో లోపాలు ఉంటే వాటిపై కస్టమర్ ఫిర్యాదులను పరిష్కరించ డానికి ఈ అధికారికి అధికారం ఉంటుంది. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ స్కీమ్ 2006లోని క్లాజ్ 8 ప్రకారం (జూలై 1, 2017 సవరణ ప్రకారం) ఖాతాదారుల ఫిర్యాదులను దాఖలు చేయడానికి, పరిష్కరించ డానికి బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ ఎటువంటి రుసుమును వసూలు చేయరు. ఎవరు ఫిర్యాదు చేయవచ్చు? వినియోగదారులు ముందుగా తమ సమస్యను సంబంధిత బ్యాంకుకు తెలియజేయాలి. మీరు చేసిన ఫిర్యాదును స్వీకరించిన తర్వాత ఒక నెలలోపు బ్యాంకు నుంచి ప్రత్యుత్తరం రాకున్నా, లేక బ్యాంక్ ఫిర్యాదును తిరస్కరించినా లేదా బ్యాంకు సమాధానంతో మీరు సంతృప్తి చెందకపోయినా మీరు బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ కు ఫిర్యాదు చేయవచ్చు. ఎలాంటి సందర్భంలో ఫిర్యాదు చేయొచ్చు బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ రుణాలు, అడ్వాన్సులతో సహా బ్యాంకింగ్ సేవలలో లోపానికి సంబంధించిన ఫిర్యాదులను చేయవచ్చు. బ్యాంకింగ్ సేవలలో లోపాలకు కొన్ని ఉదాహరణలు.. చెక్కులు, డ్రాఫ్టులు,





బిల్లులు మొదలైన వాటి చెల్లింపు లేదా సేకరణలో చెల్లింపు చేయకపోవడం లేదా విపరీతమైన జాప్యం జరగడం. ఏదైనా ప్రయోజనం కోసం టెండర్ చేసిన చిన్న డినామినేషన్ నోట్లను తగిన కారణం లేకుండా అంగీకరించకపోవడం. దానికి సంబంధించి కమీషన్ వసూలు చేయడం. తగిన కారణం లేకుండా, టెండర్ చేయబడిన నాణేలను అంగీకరించకపోవడం. వాటికి సంబంధించి కమీషన్ వసూలు చేయడం. ఇన్‌వార్డ్ రెమిటెన్స్‌లను చెల్లించకపోవడం లేదా చెల్లింపులో జాప్యం. బ్యాంకు లేదా దాని డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్లు లిఖిత పూర్వకంగా వాగ్దానం చేసిన బ్యాంకింగ్ సౌకర్యాన్ని (రుణాలు, అడ్వాన్సులు కాకుండా) అందించడంలో వైఫల్యం లేదా ఆలస్యం. జాప్యాలు, వసూళ్లను పార్టీల ఖాతాలకు జమ చేయకపోవడం,డిపాజిట్ చెల్లించకపోవడం లేదా రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను పాటించకపోవడం, ఏదైనా ఉంటే, ఏదైనా సేవింగ్స్, కరెంట్ లేదా బ్యాంక్‌లో నిర్వహించే ఇతర ఖాతాలోని డిపాజిట్లపై వడ్డీ రేటుకు వర్తిస్తుంది. విదేశాల నుంచి చెల్లింపులు, డిపాజిట్లు, ఇతర బ్యాంకు సంబంధిత విషయాల గురించి భారతదేశంలో ఖాతాలు కలిగి ఉన్న ప్రవాస భారతీయుల నుంచి ఫిర్యాదులు రుణ దరఖాస్తుల పారవేయడం కోసం నిర్ణీత షెడ్యూల్‌ను మంజూరు చేయడం, పంపిణీ చేయడం లేదా పాటించకపోవడం. చెల్లుబాటు అయ్యే కారణాలను అందించకుండా రుణాల కోసం దరఖాస్తును అంగీకరించకపోవడం.

# మంత్రి అలా.. అధికారులు ఇలా..

- మంత్రి ఆదేశాలు సైతం బేఖాతరు
- ఆంధ్రప్యారీస్‌లో పారిశుధ్యం మెరుగయ్యేనా
- అధికారుల తీరుపై సర్వాత్రా విమర్శలు

**తెనాలి, మేజర్ న్యూస్**



ఆంధ్రప్యారిస్ తెనాలిలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. గతంలో పారిశుధ్య నిర్వహణలో దేశవ్యాప్తంగా మన్ననలు అందుకోవడంతో పాటు అనేక అంతర్జాతీయ అవార్డులు తెనాలి పురపాలక సంఘం అందుకుంది. నేడు పారిశుధ్య నిర్వహణ గత వైభవమే అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు ప్రజారోగ్య శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుఅందుకు కారణం అన్న విమర్శలు వినవస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణలో గత వైభవం తీసుకువచ్చేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ కృషి ఎంతగానో కృషి చేస్తున్నారు. పట్టణంలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూన్నారు. ఆయన పర్యటనలోనూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్న సంగతి బట్టబయలైంది. గతంతో పోలిస్తే పారిశుధ్యం అధ్వాన్నం మారిందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని తొమ్మిది డివిజన్లలోనూ పారిశుధ్య నిర్వహణలో లోపం బట్టబయలైంది. పారిశుధ్య లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దాలని మంత్రి అధికారులను ఆదేశిస్తున్నారు. అయి నప్పటికీ అధికారుల తీరులో ఏమాత్రం మార్పు రావడంలేదని పుర ప్రజలు విమర్శి స్తున్నారు. కొందరు ప్రజారోగ్య సిబ్బంది, ఏదో సినిమాలో కమిషనర్‌లు వస్తుంటారు, పోతుంటారు చంటిగాడు లోకల్ అన్న సినిమా డైలాగ్ మాదిరిగ వ్యవహరిస్తున్నారు. ఎక్కడికి బదిలీపై వెళ్ళినా ఏడాది తిరగక ముందే తిరిగి వచ్చి షాడోల అవతారమెత్తి ప్రజారోగ్య శాఖ విభాగం పై పెత్తనం సాగిస్తున్నారని తోటి అధికారులు వాపో తున్నారు. వారు పని చేస్తున్న డివిజన్ వదిలేసి, ప్రక్క డివిజన్‌ల పై పెత్తనం సాగించడం వల్లే పారి



శుధ్యం అద్వానం గా మారడానికి కారణంగా చెప్పవచ్చు. పారిశుధ్య నిర్వహణ కన్నా తమ సంపా దనపైనే అధికారులు దృష్టిసారించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ డబ్బులు వస్తాయా, ఎవరి నుండి వసూలు చేయాలా అన్న ధ్యాస తప్ప, పారిశుధ్య నిర్వహణ పై బాధ్యత లేకుండా పోయింది. షాడోగా వ్యవహరిస్తున్న అధికారి తోటి అధికారులపైన పెత్తనం చెలాయిస్తూ వారిని తనకు అనుకూలంగా మలచుకోవడంలో సిద్ధహస్తుడన్న వాదనలు ఉన్నారు. తోటి అధికారులు తన దారికి రాకుంటే వారిని ఉన్నతాధికారి వద్ద ఎలా ఇరికిం చాలో ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా చెబుతున్నారు. గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్త తీసుకు వచ్చింది. అందులో భాగంగా శానిటేషన్ నిర్వహణ కు కూడా శానిటేషన్ కార్యదర్శి నియమించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ లు పారిశుధ్య నిర్వహణ ను సెక్రటరీ లకు వదిలేసి, వారు మాత్రం వసూళ్ల లో మునితేలుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోనే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తున్నది. రోడ్లపై చెత్తా చెదారాలు పేరుకుపోతున్నాయి. మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు పారుదల అస్తవ్యస్తంగా మారింది. దీంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వ్యాపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. దగ్గు, కీళ్ల నొప్పులు, విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారు. పట్టణంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులు జ్వర పీడితులను కిక్కిరిసిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణ మెరుగు పర్చాలని పుర ప్రజలు కోరుతున్నారు.



# బోనాల ఉత్సవంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో ఉన్న శ్రీ అంకాళమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చీఫ్ విప్ జీవి కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జీవి మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడతాయని తెలిపిన ఆయన, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# కేంద్రీయ విద్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎంపీ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రొంపిచర్లకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదిత స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు పరిశీలించడం జరిగింది. పల్నాడు ప్రాంతానికి మంజూరైన మాచర్లలోని తాళ్లపల్లి, రొంపిచర్ల కేంద్రీయ విద్యాలయాలను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట పనికి నాయకులు పాల్గొన్నారు.

